A

PROJECT REPORT ON

# PRAYER WARRIORS  IN THE BIBLE

Submitted In Partial Fulfillment of the Requirement for the

Award of the

MASTER OF DIVINITY

IN

MINISTRY

BY

LAKKAPAMU BHUSHANAM

(Register No: KBIIMD19408)

TO

KARUNYA BIBLE INSTITUTE INTERNATIONAL

(Affiliated with IICM, USA/INDIA )

GUDIVADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH

2018 - 2020

# CERTIFICATE

This is to certify that dissertation entitled "PRAYER WARRIORS IN THE BIBLE embodies the original work done by LAKKAPAMU BHUSHANAM (Regd.No: KBIIMD19408) under the Guidance of Dr.Nelapati Samuel (Karunya Gospel Ministries, Gudivada) in the partial fulfillment of the requirement for the award of the MASTER OF DIVINITY in ministry, Karunya Bible stitute Internation Affiliated with IICM, USA/INDIA, Gudivada during the academic year 2018-2020.

Signature of the Student:

Name: LAKKAPAMU BHUSHANAM

Regd.No. KBIIMD19408

Signature of the Guide :

Name : Rev. Dr. Nelapati Samuel

Designation: Founder and President

Karunya Gospel Ministries

Gudivada.

# ACKNOWLEDGEMENTS

At the outset, I would like to give thanks to God for His Great help and enabling Grace in this project work and also extend my thanks to Karunya Bible institute international. Especially I give thanks to the Director and family who graciously allowed me to study the Master Divinity course in their college. Their encouragement and prayers brought lots of contribution toward the completion of the Degree of Master in Divinity. without their help this project work would be undone. In the long run, I would like to thank my Godly parents for their fervent prayer and financial help toward this project. I greatly acknowledge this work as a great help and guide in my Christian life. I have a great desire and aspiration to know more about the teaching of God's word and to experience in my daily Christian life.

Amen!

LAKKAPAMU BHUSHANAM

# DECLARATION

I here by declare that this dissertation entitled "PRAYER WARRIORS IN THE BIBLE embodies the original work done by me in partial fulfillment of the requirement for the award of the degree of Master of Divinity in Ministry under the esteemed guidance of Dr. Nelapati Samuel. (Karunya Gospel Ministries, Gudivada) I also declare that this project is the result of my own effort and it has not been submitted to another university or any other institution for the award of any Degree or Diploma.

Place:

Date:

# INDEX

## (విషయ సూచిక)

(1). బైబిల్ నందున్న ప్రార్ధన వీరులు (రిఫరెన్స్ లతో ).

(2). వీరి జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

(3). వీరి గురించి మంచి మరియు చెడు విషయములు.

(4). వీరి జీవితాల నుండి నేను గ్రహించిన విషయములు.

(5). నన్ను ప్రభావితం చేసిన వ్యక్తి జీవితం.

(6). నేను పోల్చుకోగలిగిన వారి జీవితం.

(7). వీరి జీవిత కాలంలో వీరిని ప్రభావితం చేసిన విషయములు.

(8). వీరి జీవితాల నుండి నేను ఇతరులకు బోధించే విషయములు.

(9). ఈ బైబిల్ స్టడీ నాకు ఉపయోగ పడిన విధానము.

(10). అవగాహన ముగింపు.

## ఉపోద్ఘాతము :

ప్రార్థన అనేది దేవునితో విశ్వాసుల యొక్క పలువిధాలైన సంభాషణ. యెహోవాకు మొఱ్ఱ పెట్టడం, యెహోవా నామమున ప్రార్థన చేయడం, యెహోవాను వెదకటం (యెషయా 55:6) మొదలైన పేర్లను కూడా ఉపయోగించారు. ఉదాహరణ: దానియేలు గొప్ప ప్రవక్త, గొప్ప ప్రార్థన వీరుడు అని చెప్పగలము. దానియేలు 9:1, 24. ప్రార్థన వీరుడు అనగా ప్రార్థన ద్వారా జయము పొందిన వ్యక్తి. లోకానికి మరియు సాతాను కుట్రలకు భయపడక పట్టుదల కలిగి ఎరుషలేము తట్టు కిటికీలు తెరిచి ప్రార్థించిన వ్యక్తి. సింహాల గుహలో వేస్తారని తెలిసినప్పటికీ భయపడకుండా దేవునికి ప్రార్థించిన వ్యక్తి. ప్రజలను గూర్చి వారి పాపముల నిమిత్తము ప్రార్థన చేసిన వ్యక్తి. ఈ విధంగా పరిశీలన చేసినప్పుడు ప్రార్థనా వీరులు బైబిల్ గ్రంథంలో అనేక మంది ఉన్నారు. (1). ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది. (2). ప్రార్థన దేవుని క్షమాపణను కలుగజేస్తుంది. మత్తయి 14:23, మర్కు 1:35, లూకా 6:12, యోహాను 11:4. ప్రార్థన వలన దేవుని నుండి గొప్ప కార్యాలను పొందగలము. మనుషులకు అసాధ్యమైన వాటిని ప్రార్థన ద్వారా దేవుడు సాధ్యం చేస్తాడు. విశ్వాసంతో ప్రార్థన చేసినప్పుడు దేవుడు వింటాడు. విశ్వాసంతో ప్రార్థన చేసిన వారు గొప్ప కార్యాలు అనుభవిస్తారు. ప్రార్థన ద్వారా బైబిల్లో ఎంతో మంది భక్తులు గొప్ప కార్యాలను పొందుకున్నారు. ఎడతెగక ప్రార్థన చేయుమని పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడింది. ప్రార్థన శక్తిని గుర్తించిన వారముగా జీవించాలి. రక్షణ పొందిన విశ్వాసి ప్రతి రోజూ తప్పక ప్రార్థించాలి. ప్రార్థన వలన దేవునితో మన సంబంధం నిలిచి ఉంటుంది. యేసుక్రీస్తు ఈ లోకంలో ఉన్నప్పుడు ఆయన ప్రతిదినము ప్రార్థన చేశాడు. ప్రార్థనా జీవితానికి ఎంతో మంది భక్తులు మాదిరికరముగా జీవించారు. పరలోకంలోని దేవుని శక్తిని భూలోకమునకు తీసుకుని రాగలిగినది ప్రార్థన మాత్రమే.

తన ప్రజల ప్రార్థన వల్లనే దేవుని పూర్తి ఉద్దేశ్యము నెరవేరుతుందని యేసుక్రీస్తు బోధించాడు. తన కోతకు పనివారిని పంపమని కోత యజమానుని వేడుకొనుమని ప్రార్థించాడు. దేవుడు తన రాజ్య అభివృద్ధి పక్షంగా తన ప్రజలు హృదయపూర్వకంగా ప్రార్థనలు చేయాలి. అలా వారు ప్రార్థన చేసినప్పుడు మాత్రమే తన ఉద్దేశాలను నెరవేర్చడానికి దేవుడు తన శక్తిని విడుదల చేస్తాడు. మనము ప్రార్థన చేయకపోతే వ్యక్తిగతంగా మనకు మరియు ఆయన శరీరమైన సంఘానికి దేవుని విమోచన ఉద్దేశ్యం నెరవేరకుండా నిజముగా ఆటంకపరిచే వారమవుతాము. మన ప్రార్థనలు ప్రయోజనకరంగా ఉండాలంటే అనేక షరతులు నెరవేర్చాలి. మనలో నిష్కపటమైన మరియు నిజమైన విశ్వాసం లేకపోతే మన ప్రార్థనలకు జవాబు రాదు. మనం ప్రార్థన చేసినప్పుడు మనం అడిగిన వాటిని పొంది ఉన్నామని నమ్మాలి. నమ్మేవారికి సమస్తము సాధ్యమే అని యేసుక్రీస్తు బోధించెను. విశ్వాసము విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి దేవుని సన్నిధికి చేరాలి అని హెబ్రీ పత్రిక రచయిత హెచ్చరిస్తున్నాడు. ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడగాలి అని యాకోబు తన పత్రికలో రాశాడు. యేసు క్రీస్తు నామమున ప్రార్థన చేయాలి. మీరు నా నామమున దేనిని అడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పొందుటకు దానిని చేయుదును. యోహాను14:13-14. మన ప్రార్థనలను దేవుని వ్యక్తిత్వానికి, ఆయన స్వభావానికి అనుగుణంగా ఉండేలా చేయాలి. దేవుని పరిపూర్ణ ఉద్దేశ్యాన్ని అనుసరించి ప్రార్థన చేసినప్పుడు ఆ ప్రార్దన ప్రయోజనకరంగా ఉంటుంది. ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యము ఏదనగా ఆయన చిత్తానుసారముగా మనము ఏది అడిగినా ఆయన మన మనవి ఆలకించెను. 1యోహాను 5:14. పరలోకమందు నీ చిత్తము నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక అని యేసుక్రీస్తు నేర్పిన ప్రార్థన ఈ సత్యాన్ని బోధిస్తుంది. దేవుడు తన ఉద్దేశాలను లేఖనాల ద్వారా తెలియజేశాడు. లేఖనాలు దేవుని చిత్తము ఏమిటో మనకు తెలియజేస్తున్నాయి.

దేవుని ఉద్దేశ్యాలను అనుసరించి మనము ప్రార్థన చేయడమే కాకుండా, ఆయన మన ప్రార్థన విని దానికి జవాబు ఇవ్వాలని ఆశిస్తే, మనము కూడా ఆయన చిత్త ప్రకారం జీవించాలి. అంటే దేవుని ఆజ్ఞలకు లోబడి భక్తి కలిగి జీవించాలి. అన్నిటికంటే ముందు మనము దేవుని రాజ్యాన్ని మరియు ఆయన నీతిని వెదకాలి. అప్పుడే మనం అడిగిన వాటిని ఆయన అనుగ్రహిస్తాడు. మత్తయి 6:33. మన ప్రార్థనలకు తప్పకుండా దేవుని జవాబులు రావాలి అంటే మన జీవిత ప్రవర్తన ద్వారా దేవునికి మహిమ తీసుకురావాలి. మనము దేవుని ప్రేమించాలి. మరియు ఆయనను సంతోష పరచాలి. ఇవి తప్పనిసరి. నీతిమంతుల ప్రార్థన బహు బలము గలదై ఉంటుంది అని యాకోబు తన పత్రికలో రాశాడు. యేసుక్రీస్తులో విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడి ప్రార్థన చేసే వ్యక్తులకు దేవుడు జవాబు ఇస్తాడు. మన జీవితాలలో పాపమును విడిచి పెట్టకపోతే మన ప్రార్థనలను ప్రభువు వినడు అని కీర్తనకారుడు చెబుతున్నాడు. కీర్తన 66:18. ప్రార్థనలు ప్రయోజనకరంగా ఉండాలి అంటే పట్టుదల కలిగి ప్రార్థన చేయడం కూడా అవసరమే. విశ్వాసము కలిగి దేవుని యందు పరిపూర్ణమైన నిరీక్షణ కలిగి మనము ప్రార్థన చేయాలి. అలా చేసినప్పుడు దేవుడు గొప్ప కార్యాలు చేస్తాడు. మనము మన పాపములను ఒప్పుకొని ప్రార్థన చేసినప్పుడు దేవుడు మన ప్రార్థన వింటాడు. మనము చెడ్డ ఉద్దేశాలతో అడిగినప్పుడు దేవుడు మన ప్రార్థనలను ఎంతమాత్రమూ అంగీకరించడు. యాకోబు 4:2-3. పట్టుదలతో ప్రార్థన చేయాలని యేసుక్రీస్తు బోధించాడు. మత్తయి 7:7. ప్రార్థనచేయునప్పుడు పట్టుదల కలిగి ప్రార్థన చేయాలి అని అపోస్తలుడైన పౌలు కూడా బోధించాడు. పాతనిబంధనలోని భక్తులు మరియు పరిశుద్ధులు కూడా ఈ విధముగానే ప్రార్థన చేశారు. ఈ విధముగా ప్రార్థన చేయడం ద్వారా దేవుని అద్భుత కార్యాలను వారు అనుభవించారు. మన ప్రార్థనలు దీవెన కరంగా ఉండాలి అంటే మనము దేవుని స్తుతిస్తూ ఆయనను పూజించాలి. కీర్తన 150.

హృదయపూర్వకముగా చేసే ప్రార్థనలను దేవుడు వింటాడు. పవిత్రమైన హృదయముతో చేసే ప్రార్థన దేవుడు వింటాడు. మనము మౌనముగా ప్రార్థన చేయవచ్చు. బిగ్గరగాను  ప్రార్థన చేయవచ్చు. ఆత్మతో మరియు మనసుతో ప్రార్థన చేయాలి. దేవునికి హృదయపూర్వకమైన ఉపవాస ప్రార్థనలు కూడా చేయాలి. నిలబడి ప్రార్థన చేయవచ్చు. కూర్చొని ప్రార్థన చేయవచ్చు. మోకరించి మరియు నేలమీద సాగిలపడి కూడా ప్రార్థన చేయవచ్చు. ఆకాశము వైపు చేతులెత్తి ప్రార్థన చేసిన భక్తులు కూడా బైబిల్ లో ఉన్నారు. వివిధ వ్యక్తులు వివిధ రకాలుగా చేసిన ప్రార్థనలు బైబిల్ నందు మనము చదవగలుగుతాము. ప్రార్థన చేస్తూ ఎక్కువ సమయం గడపడానికి మనం ఇష్టపడాలి. దేవుడు తన లేఖనములను మనము జ్ఞానాన్ని పెంచుకునేందుకు మాత్రమే ఇవ్వలేదు మన జీవితాలను మార్చుకోవడానికి మరియు మనం ప్రార్థన చేయడానికి అనుగ్రహించాడు.

దేవునికి విధేయత చూపకుండా చేసే ప్రార్థనల వలన ఎలాంటి ప్రయోజనం లేదు. దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థన చేయడం ద్వారా దేవుని కార్యాలను పొందగలము. పాపములను ఒప్పుకుని ప్రార్థన చేయడం ద్వారా దేవుని కార్యాలను పొందగలము. ఎల్లప్పుడూ ప్రార్థన చేస్తూ, కృతజ్ఞత పూర్వకముగా దేవుని సన్నిధిలో ఆయనను సమీపంచాలి. ప్రార్థన విశ్వాస సహితమైనదిగా ఉండాలి. సందేహం కలిగి ప్రార్థన చేయడం వలన ఎలాంటి ప్రయోజనము లభించదు. దేవుని వద్దకు వచ్చే వారు అయన ఉన్నాడని, తనను ఆశ్రయించు వారికి ప్రతిఫలం ఇస్తాడని మొదట హృదయ పూర్వకముగా నమ్మాలి. నమ్మిన వారి ప్రార్థన ఫలితం కలిగిస్తుంది. ప్రార్థన పరిశుద్ధ జీవితములో ఫలించుటకు దైవ శక్తిని ఇస్తుంది. దైవకృపను పొందునట్లు చేస్తుంది.

ప్రతి విషయములోను ముందుగా దేవునికి ప్రార్థన చేయడానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. దీనమనస్సు కలిగి ప్రార్థన చేయాలి. దేవుని వాక్యములో ఎదగాలి. పరిశుద్ధులతో సహవాసం కలిగి ఉండాలి. క్రీస్తు అడుగుజాడలలో నడవాలి. దేవుడు మనకిచ్చిన కృపా వరములను దేవుని మహిమ కొరకు వాడాలి. క్రీస్తు నిమిత్తము కలిగిన శ్రమలలో ఆనందించాలి. నశించు ఆత్మల పట్ల భారము కలిగి ప్రార్థన చేయాలి. ప్రభువు రాకడ కొరకు కనిపెట్టుకొని ప్రార్థన చేయాలి. నిరుపేదలకు సహాయం చేయాలి. పొరుగు వారిని ప్రేమించే మనసుతో ప్రార్థన చేయాలి. ఇతరుల కొరకు విజ్ఞాపన ప్రార్థన చేయాలి. ఎవరి జీవితాలలో దేవుని సహాయం తప్పనిసరి అవుతుందో వారి కొరకు మనము ప్రార్థన చేయాలి. విశ్వాసముతో ప్రార్థన చేయాలి. పట్టుదలతో ప్రార్థన చేయాలి. భూమి మీద తన పరిచర్యలో యేసుక్రీస్తు ఈ విధముగా ప్రార్థన చేశాడు. విజ్ఞాపన ప్రార్థన చేయడంలో పరిశుద్ధాత్మ దేవుని పాత్ర ఉంది. ఏలయనగా మనము యుక్తముగా ఎలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు. ఆత్మ మన పక్షమున విజ్ఞాపన చేయుచున్నాడు. రోమా 8:34. ప్రభువైన యేసుక్రీస్తు పరలోకములో విశ్వాసుల కొరకు విజ్ఞాపన చేస్తున్నాడు. పరిశుద్ధాత్మ దేవుడు ఈభూమిపైన విశ్వాసిలో ఉండి విజ్ఞాపన చేస్తున్నాడు.

యేసుక్రీస్తు ఈ పరిచర్యలో ఎవరినైతే రక్షించడానికి వచ్చాడో నశించిపోతున్న ఆ ప్రజల కొరకు ప్రార్థనలో విలపించాడు. శిష్యుల కోసం వ్యక్తిగతంగాను, సామూహికంగాను యేసుక్రీస్తు ప్రార్థించాడు. సిలువపై మరణిస్తున్న సమయంలో శత్రువుల కోసం కూడా ప్రార్థన చేశాడు. లూకా 23:34. యేసుక్రీస్తు యొక్క ప్రస్తుత పరిచర్య దేవుని సింహాసనము ఎదుట మనందరి పక్షంగా విజ్ఞాపన ప్రార్థన చేయటమే. రోమా 8:34. ఈకారణం వలన యేసుక్రీస్తు తండ్రియైన దేవుని దగ్గర మనకోసం వాదించే ఉత్తరవాది అని పిలువబడ్డాడు. 1యోహాను 2:1, లూకా 23:34, దానియేలు 9:3.

పెంతేకొస్తు రోజున పరిశుద్ధాత్మ కుమ్మరింపు వచ్చేంతవరకు పట్టుదలతో శిష్యులు ప్రార్థన చేస్తూ ఉన్నారు. వారు అయన వాక్యాన్ని బోధించేటప్పుడు తమకు ధైర్యాన్ని మరియు శక్తిని అనుగ్రహించమని పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థన చేశారు. అలా ప్రార్థన చేసిన వారందరూ పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. దేవుని వాక్యమును ధైర్యంగా బోధించారు. అపో. కా. 4:31. అపోస్తులుడైన పౌలు తన కొరకు క్రైస్తవులు ప్రార్థించకపోతే తన పని విజయవంతం కాదని తెలిసి తన పక్షంగా ప్రార్థన చేయమని వారిని అభ్యర్థించాడు. రోమా 25:30. విశ్వాసముతో చేసే ప్రార్థనకు దేవుడు తప్పక జవాబు ఇస్తాడు అని బైబిలు బోధిస్తోంది. మానవజాతి కొరకు తన రక్షణ ప్రణాళికలోని విమోచన కార్యంలో విశ్వాసులను సహ పని వారిగా దేవుడు నియమించాడు. కొన్ని విషయాలలో పరిశుద్ధతకు, నమ్మకానికి, పట్టుదల గల తన ప్రజల ప్రార్థనలకు దేవుడు తనను తాను పరిమితం చేసుకున్నాడు. విశ్వాసుల ప్రార్థనలు లేకపోతే దేవుని రాజ్యంలో నెరవేరని అనేక సంగతులు ఉన్నాయి. నిర్గమ 33:11. సువార్త అనే పంట కోతకు పని వారిని పంపాలని దేవుడు కోరుతున్నాడు. మనము ప్రార్థన చేయకపోతే వ్యక్తిగతంగా మనకు మరియు ఆయన శరీరమైన సంఘానికి దేవుని విమోచన ఉద్దేశ్యం నెరవేరకుండా నిజముగా ఆటంకపరిచే వారమవుతాము. మన ప్రార్థనలు ప్రయోజనకరంగా ఉండాలంటే అనేక షరతులు నెరవేర్చాలి. మనలో నిష్కపటమైన మరియు నిజమైన విశ్వాసం లేకపోతే మన ప్రార్థనలకు జవాబు రాదు. మనం ప్రార్థన చేసినప్పుడు మనం అడిగిన వాటిని పొంది ఉన్నామని విశ్వసించాలి. ఎడతెగని ప్రార్థన జీవితమును విశ్వాసి జీవితంలో నుండి వేరు చేయకూడదు. అన్ని సమయాలలో ప్రార్థన చేయాలి. అత్యధిక సమయం ప్రార్థన చేయాలి. అనేకుల కొరకు విజ్ఞాపన చేయాలి. లేఖనాల లోని దేవుని చిత్తమును నెరవేరుట కొరకు ప్రార్థన చేయాలి.

## 1. బైబిల్ నందున్న ప్రార్ధనావీరులు - రిఫరెన్స్ లతో.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | షేతు | ఆది 4:26 | 11. | మోషే | సంఖ్యా 21:8 |
| 2. | ఎనోషు | ఆది 4:26 | 12. | మనోహ | న్యాయాధి 13:9 |
| 3. | హనోకు | ఆది 5:21-24 | 13. | బారాకు | న్యాయాధి 13:9 |
| 4. | ఎలీషా | 2 రాజులు 6:20 | 14. | సమ్సోను | న్యాయాధి 13:9 |
| 5. | అబ్రాహాము | ఆది 17:3-45 | 15. | యొప్తె | న్యాయాధి 13:9 |
| 6. | ఇస్సాకు | ఆది 25:21 | 16. | దావీదు | 1సమూ 16:1 |
| 7. | హన్నా | 1సమూ 7:9 | 17. | సమూయేలు | 1సమూ 1:1-25 |
| 8. | యాకోబు | ఆది 48:1-2 | 18. | కాలేబు | 1దినవృ 1:36 |
| 9. | యోసేపు | ఆది 37-50 | 19. | హిజ్కియా | 2రాజులు 18:5 |
| 10. | సొలొమోను | 1రాజులు 8:35 | 20. | యెహోషువ | ద్వితీ 1:36 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 21. | శతాధిపతి | మత్తయి 8:10 | 31. | యిర్మీయా | యిర్మీయా 20:1-2 |
| 22. | కనాను స్త్రీ | మత్తయి 9:2 | 32. | పాపాత్ముకురాలైన స్త్రీ | లూకా 7:30 |
| 23. | బర్తలోమై | మర్కు 10:52 | 33. | ఇశ్రాయేలు ప్రజలు | హెబ్రీ 11:30 |
| 24. | కుష్ఠు రోగులు | లూకా 17:19 | 34. | అహరోను | నిర్గమ 7:8-9 |
| 25. | చెరసాల నాయకుడు | అపో. కా 16:31 | 35. | హోషేయ | హోషేయ 1:1 |
| 26. | దానియేలు | హెబ్రీ 11:33 | 36. | యోవేలు | యోవేలు 1:1 |
| 27. | షెద్రకు | హెబ్రీ 11:34 | 37. | ఆమోసు | ఆమోసు 1:1 |
| 28. | మెషెకు | హెబ్రీ 11:34 | 38. | కొర్నేలి | అపో. కా 10:31 |
| 29. | అభేద్నగో | హెబ్రీ 11:34 | 39. | హగ్గయి | హగ్గయి 1:1 |
| 30. | ఏలీయా | హెబ్రీ 11:34 | 40. | నహుము | నహుము 1:1 |

## 2. ప్రార్ధనావీరుల జీవిత వివరణను బైబిల్ నందు ప్రస్తావించటంలో దేవుని ఉద్దేశ్యం.

ప్రార్ధనావీరుల జీవితములలో అనేకమైన, అనుసరింపదగిన, ప్రభువుచే ప్రశంసించ బడిన మంచి విషయాలు ఉన్నాయి. వాటిని దేవుడు పరిశుద్ధ గ్రంథములో స్పష్టముగా వ్రాయించాడు. ఆయన మహిమ కొరకు, ప్రార్ధనా జీవితమును ప్రసిద్ధి చెందిన వ్యక్తులను అభినందిస్తూ, వారి యొక్క మాదిరిని మనమందరము అనుసరించుటకు వ్రాయించాడు. ప్రార్ధనావీరులు బైబిల్ గ్రంధంలో అనేక మంది ఉన్నారు. ప్రార్ధన పరిస్థితులను మారుస్తుంది. ప్రార్ధన దేవుని క్షమాపణను కలుగజేస్తుంది. ప్రార్ధన వలన దేవుని నుండి గొప్ప కార్యాలను పొందగలము. మనుషులకు అసాధ్యమైన వాటిని ప్రార్ధన ద్వారా దేవుడు సాధ్యం చేస్తాడు. విశ్వాసంతో ప్రార్ధన చేసినప్పుడు దేవుడు వింటాడు. విశ్వాసంతో ప్రార్ధన చేసిన వారు గొప్ప కార్యాలు అనుభవిస్తారు. ప్రార్ధన ద్వారా బైబిల్లో ఎంతో మంది భక్తులు గొప్ప కార్యాలను పొందుకున్నారు. ఎడతెగక ప్రార్ధన చేయుమని పరిశుద్ధ గ్రంధంలో వ్రాయబడింది.ఎల్లప్పుడూ ప్రార్ధన చేస్తూ, కృతజ్ఞత పూర్వకముగా దేవుని సన్నిధిలో ఆయనను సమీపంచాలి. ప్రార్ధన విశ్వాస సహితమైనదిగా ఉండాలి. సందేహం కలిగి ప్రార్ధన చేయడం వలన ఎలాంటి ప్రయోజనము లభించదు. దేవుని వద్దకు వచ్చే వారు అయన ఉన్నాడని, తనను ఆశ్రయించు వారికి ప్రతిఫలం ఇస్తాడని మొదట హృదయ పూర్వకముగా నమ్మాలి. నమ్మిన వారి ప్రార్ధన ఫలితం కలిగిస్తుంది. కాబట్టి నేటి విశ్వాసులు ప్రార్ధనా జీవితంలో మరింతగా అభివృద్ధి చెందాలని, దేవునికి మహిమకరమైన  భక్తి జీవితాన్ని జీవించాలని ప్రార్ధనావీరుల జీవిత వివరణ దేవుడు పరిశుద్ధగ్రంథంలో వ్రాయించాడు.

దేవుడు నీతి న్యాయములు గలవాడు. తన భక్తులు ఒకవేళ పొరపాటు చేసినా, ఆయన ఆజ్ఞలను అతిక్రమించినా వారిని తగిన రీతిలో శిక్షించి, హెచ్చరించి మరల వారిని సరిచేసిన కృపామయుడు. మనుషులు ఎవరూ సంపూర్ణులు కారు. అందువలన అనేక మంది భక్తులలో కొన్ని పొరపాట్లు, పాపములు, దేవునికి వ్యతిరేకమైన విషయాలు ఉన్నాయి. ప్రస్తుత క్రైస్తవ సమాజం అటువంటి పొరపాట్లు చేయకుండా, తగిన జాగ్రత్తలతో మరియు పరిశుద్ధాత్మ దేవుని సహాయముతో దేవుని మహిమ కొరకు జీవిస్తూ ప్రార్థన జీవితంలో అభివృద్ధి చెందాలని దేవుడు ఆనాటి ప్రార్థనా పరులైన భక్తుల జీవిత వివరణను రాయించాడు. తన భక్తుల జీవితాలలోని మంచి లక్షణాలను అభినందిస్తూ వ్రాయించిన దేవుడు, వారిలోని పొరపాట్లను సహితం నిర్మొహమాటంగా తన పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించాడు. దేవుడు పక్షపాతం లేనివాడు. తాను చెప్పాలనుకున్న సంగతిని నిర్మొహమాటంగా చెప్పే దేవుడు. దేవుడు పరిశుద్ధుడు. తన పిల్లలు అపవాది చేత మోసపోకుండా, నీతిగల భక్తి జీవితమును కాపాడుకుంటూ జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడు. ప్రార్థన అనే సహవాసాన్ని తనతో కలిగి ఉండాలని కోరుకుంటున్నాడు. ప్రార్థన జీవితంలో బలహీనులు కాకుండా, దేవుని ప్రణాళికను తమ జీవితాలలో నెరవేర్చడంలో తప్పిపోకుండా తన భక్తులను దేవుడు బలపరుస్తాడు.

## (1). అబ్రాహాము జీవిత వివరణ - దేవుని ఉద్దేశ్యం. (ఆదికాండము 12:1-3)

అబ్రాహాము దేవుని పిలుపు పొందుకుని తాను వెళ్ళిన ప్రతిచోటా బలిపీఠమును కట్టి ప్రార్ధన చేశాడు. దేవునితో స్నేహపూర్వకమైన బంధాన్ని కలిగిన అబ్రాహాము దేవునికే ఆతిథ్యమిచ్చే ఆధిక్యతను పొందుకున్నాడు. లోతు కుటుంబమును ఉగ్రత నుండి రక్షించడానికి విజ్ఞాపన ప్రార్థన చేశాడు. అబ్రహాము ప్రార్ధన పరుడు అందువలన సమర్పణ గలిగినవానిగా మార్పు నొందాడు. దేవుని పిలుపు మేరకు తనకున్న సమస్థాన్ని విడిచి మరియు తన వారిని విడిచి ప్రయాణాన్ని ప్రారంభించాడు. నమ్మకమైన మనసు కలిగిన అబ్రాహాము దేవుని సేవించాడు. అబ్రాహాము కుటుంబం వారు తమను తాము ప్రత్యేక పరచుకొని దేవుని సేవించేవారుగా మారాలి. దేవుని ఉద్దేశాన్ని వారు అనుసరించాలి. అబ్రహాము వంశం నుండి వాగ్దానం చేయబడిన లోక రక్షకుడైన యేసుక్రీస్తు రావాలి. ఇది దేవుని ప్రణాళిక. ఆది 3:15. ప్రార్థన జీవితం కలిగిన అబ్రహాము దేవుని ఆజ్ఞలకు విధేయత చూపాడు. తన కుమారుని కంటే ఎక్కువగా దేవుని ప్రేమించాడు. కలము లేని శాంతియుతమైన మార్గాన్ని ఎంచుకున్నాడు. తన పని వారికి మరియు లోతు పని వారికి కలహము వచ్చినప్పుడు వారిని శాంతింపజేశాడు. పునాదులు గల పట్టణం కొరకు అబ్రహాము నిరీక్షించాడు. నమ్మకమైన మనసు కలిగిన అబ్రాహాము దేవుని సేవించాడు. తన కుటుంబము దేవుని మార్గాలలో నడుచుకొనునట్లు వారికి ఖండితముగా ఆజ్ఞాపించాడు. శత్రువుల బారి నుండి తన వారిని తప్పించడానికి యుద్ధాలు చేశాడు. రాబోయే కాలంలో తన రక్షణ సంకల్పాన్ని దేవుడు నెరవేర్చడానికి అబ్రాహామును పిలిచాడు. మెస్సయ్య రావడానికి కొన్ని వందల సంవత్సరాల పూర్వమే దేవుడు ఈ విధంగా తన సంకల్పాన్ని అమలు చేశాడు.

## (2). దానియేలు జీవిత వివరణ - దేవుని ఉద్దేశం. (దానియేలు 6:10)

దానియేలు ప్రార్థనా జీవితమును గలవాడు. మరణ శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలుసుకున్నాడు. కానీ భయపడలేదు. యధా ప్రకారముగా అనుదినము దేవునికి ప్రార్థన చేశాడు. తన గదిలోనికి వెళ్లి ఎరుషలేము తట్టు తిరిగి ప్రార్థన చేశాడు. దేవునికి ప్రార్థన చేస్తూ మరియు ఆయనను స్తుతించాడు. బబులోనులోని నైతిక వాతావరణము అన్యజనుల విగ్రహారాధనతో నిండి ఉన్నది. దానియేలుకు బోధింపబడినదంతయు దేవుని చట్టానికి మరియు ఆయన నీతి నియమాలకు విరుద్ధంగా ఉన్నది. రాజైన నెబుకద్నెజరు భుజించే ఆహారం, తాగే పానీయం విగ్రహాలకు అర్పించినవై ఉండవచ్చు. ఇలాంటి ఆహారం తీసుకోవడం దేవునికి అవిధేయత చూపుట అవుతుంది. దానియేలు మొదటి నుండి తనను తాను అపవిత్ర పరచుకోకూడదు నిర్ణయించుకున్నాడు. మరణం సంభవించినా సరే అతడు తన నమ్మకాల విషయంలో రాజీ పడడు. దానియేలు తన వలే దేవుని ప్రేమించి, దేవుని కొరకు రోషం కలిగిన వారితోనే సహవాసం కలిగి ఉన్నాడు. ప్రార్థన జీవితంగల దానియేలు రాజు మరచిపోయిన కలకు సహితము తాను చూసి అర్థం చెప్పగల విశేషమైన మరియు అరుదైన వరము కలిగి ఉన్నాడు. దేవుని కృపను పొంది ఉన్నాడు. బబులోను లోని అందరికంటే విశేషమైన దైవిక జ్ఞానం కలిగి ఉన్నాడు. ప్రార్థన చేసినప్పుడు ఎరుషలేము వైపు తిరిగి ప్రార్థన చేశాడు. దేవుని ఆలయం పట్ల ప్రేమ కలిగి ఉన్నాడు. తన ఉద్యోగంలో ఎంతో నమ్మకస్తుడు మరియు లోపంలేని వాడు. ప్రపంచ భవిష్యత్తును గూర్చి గొప్ప దర్శనాలు దానియేలు చూశాడు. దేవుని శాసనాలను అనుసరించే విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా జీవించాడు. ధర్మశాస్త్రమును మరియు ప్రవక్తల గ్రంథాలను అధ్యయనం చేశాడు.

## (3). హేబెలు జీవిత వివరణ - దేవుని ఉద్దేశ్యం. (హెబ్రీ 11:4)

పాత నిబంధన భక్తులు కట్టిన బలిపీఠాలు, సమర్పణకు, విశ్వాసానికి, ప్రార్థన చేయడానికి సాక్ష్యంగా ఉన్నాయి. హేబెలు తన సహోదరుని కంటే శ్రేష్టమైన బలి దేవునికి అర్పించాడు. దేవుని వద్ద సాక్ష్యం పొందాడు. రాబోతున్న తరాలవారికి ఇతని జీవితం సజీవ సాక్ష్యం. అతడు మరణించాడు కానీ ఇతని భక్తి జీవితం ఇంకా మాట్లాడుతూనే ఉంది. ప్రార్థన మరియు విశ్వాస జీవితాలకు మార్గదర్శకంగా ఇతని జీవితం ఉంది. ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన మంచి మాదిరిని హేబెలు  కలిగి ఉన్నాడు. మంచి ప్రవర్తనతో కూడిన భక్తి ఫలము ఎంతో గొప్పది. ప్రార్థన జీవితం మరియు విశ్వాస, సమర్పణ అనుభవాలు లేకుండా దేవునికి సంతోషకరమైన రీతిలో జీవించలేము. విశ్వాసముగల వారు ప్రార్థన చేస్తారు. దేవుని యందు కలిగిఉన్న నమ్మకము ప్రతి విషయము కొరకు ఆయనతో (ప్రార్థన)సంభాషించేలా చేస్తుంది. దేవుడు అంగీకారము తెలిపేందుకు యోగ్యమైన మరియు దేవుని వలన అభినందనలు పొందగలిగిన భక్తి జీవితము అనుదినము ఆయనతో సహవాసము చేయుట ద్వారా సాధ్యమవుతుంది. దేవునితో సహవాసము నీతి మరియు పరిశుద్ధ, విశ్వాస అనుభవాలలోనికి  నడిపిస్తుంది. విశ్వాసంతో కూడిన ప్రార్థన దేవుని సన్నిధిని మరియు ఆయన సహవాసమును పొందేలా చేస్తుంది. దేవునితో సన్నిహిత బంధము ఆశీర్వాద కరం. భూమ్మీద జీవించి భక్తులు ఇలాంటి సన్నిహిత దైవ సాన్నిధ్యమును కలిగి ఉన్నప్పుడు వారి జీవితాలు ధన్యమౌతాయి. కేవలం దేవుని వద్ద నుండి భౌతిక దీవెనల కొరకు ఆశించక, నిత్యజీవ రాజ్యము కొరకు కాంక్షతో, నీతియుక్తమైన ప్రార్థనా జీవితముతో దేవుని సేవించాలి. దేవుని వెంబడించాలి.

## (4). హనోకు జీవిత వివరణ - దేవుని ఉద్దేశ్యం. (ఆది 5:21-24)

దేవునితో సహవాసం చేయడమంటే, ప్రార్ధనా జీవితమును, విశ్వాసమును, పరిశుద్ధ నడవడికను కలిగి జీవించడమే. ఈ అనుభవాలు లేకుండా దేవునితో సహవాసం చేయడం సాధ్యం కాదు. మరణము చూడకుండా దేవునితో ఆయన రాజ్యమును చేరుకోవడం అంటే ప్రార్ధనా జీవితమును మరియు విశ్వాసముతో కూడిన పరిశుద్ధ ప్రవర్తన లేకుండా సాధ్యం కాదు. యెడతెగక ప్రార్ధన చేయుమని పరిశుద్ధ గ్రంధంలో వ్రాయబడింది. ఎల్లప్పుడూ ప్రార్ధన చేస్తూ, కృతజ్ఞత పూర్వకముగా దేవుని సన్నిధిలో ఆయనను సమీపించాలి. ప్రార్ధన విశ్వాస సహితమైనదిగా ఉండాలి. ఎంతో భక్తిపూర్వకంగా ప్రతి దినము ఇతడు దేవుని సేవించాడు. భక్తిపూర్వకంగా దేవుణ్ణి సేవించడం ఆయనకు ఆనందాన్ని కలుగ చేసే సంగతి. భక్తిపుర్వకమైన విశ్వాస జీవితాన్ని దేవుడు ఇష్టపడతాడు. ప్రార్థనా జీవితంలో మరియు విశ్వాసము అనుభవంలో వెనుదిరిగి చూడకుండా ముందుకు సాగే వారికి దేవుడు గొప్ప కార్యాలు జరిగిస్తాడు. తమ జీవిత విధానం ద్వారా దేవుని మహిమ పరచాలని కోరుకునేవారు ఈ విధముగానే జీవించాలి. దేవునికి మరియు ఆయన శాసనాలకు నమ్మకంగా జీవించే వారి కొరకు దేవుడు ఎదురు చూస్తున్నాడు. తన యెడల యథార్థ హృదయము గల వారిని బలపరచుట యెహోవా దృష్టికి ఈ లోకమంతటా చేయుచున్నది. భక్తిపుర్వకమైన జీవితములో సమర్పణ ఉంటుంది. సమర్పణ ద్వారా దేవునికి అన్ని పరిస్థితులలో విధేయత చూపగలం. దేవుని కృప మరీ ఎక్కువగా పొందాలి అంటే, దేవుని కనికరముతో జీవించాలి అంటే జీవితంలోని ప్రతి విషయములో దేవుని మాట విని తీరాలి. దేవుని చిత్తానికి తల వంచాలి.

## 3. ప్రార్ధనావీరుల జీవితముల నుండి నేను గ్రహించిన విషయములు.

### (1). అబ్రహాము జీవితము  నుండి నేను గ్రహించిన విషయములు - ఆది 12:1-3.

** ప్రార్థన జీవితం కలిగిన అబ్రహాము దేవుని ఆజ్ఞలకు విధేయత చూపాడు. తన కుమారుని కంటే ఎక్కువగా దేవుని ప్రేమించాడు. కలము లేని శాంతియుతమైన మార్గాన్ని ఎంచుకున్నాడు. తన పని వారికి మరియు లోతు పని వారికి కలహాము వచ్చినప్పుడు వారిని శాంతింపజేశాడు.

** పునాదులు గల పట్టణం కొరకు అబ్రహాము నిరీక్షించాడు. నమ్మకమైన మనసు కలిగిన అబ్రాహాము దేవుని సేవించాడు. తన కుటుంబము దేవుని మార్గాలలో నడుచుకొనునట్లు వారికి ఖండితముగా ఆజ్ఞాపించాడు. శత్రువుల బారి నుండి తన వారిని తప్పించడానికి యుద్ధాలు చేశాడు.

** రాబోయే కాలంలో తన రక్షణ సంకల్పాన్ని దేవుడు నెరవేర్చడానికి అబ్రాహామును పిలిచాడు. మెస్సయ్య రావడానికి కొన్ని వందల సంవత్సరాల పూర్వమే దేవుడు ఈ విధంగా తన సంకల్పాన్ని అమలు చేశాడు.

** అబ్రాహాము దేవుని పిలుపు పొందుకుని తాను వెళ్ళిన ప్రతిచోటా బలిపీఠమును కట్టి ప్రార్థన చేశాడు. దేవునితో స్నేహపూర్వకమైన బంధాన్ని కలిగిన అబ్రాహాము దేవునికే ఆతిథ్యమిచ్చే ఆధిక్యతను పొందుకున్నాడు.

** లోతు కుటుంబమును ఉగ్రత నుండి రక్షించడానికి విజ్ఞాపన ప్రార్థన చేశాడు. అబ్రహాము ప్రార్థన పరుడు అందువలన సమర్పణ గలిగినవానిగా మార్పు నొందాడు. అబ్రాహాము దేవుని స్నేహితునిగా పిలవబడ్డాడు. అబ్రహాము యొక్క కుటుంబం నుండి ఏర్పాటు చేయబడిన వంశము వారు తమను తాము ప్రత్యేక పరచుకొని దేవుని సేవించేవారుగా మారాలి. దేవుని ఉద్దేశాన్ని వారు అనుసరించాలి. నిజ దేవుని గురించి మిగిలిన జాతుల వారు తెలుసుకోవాలి.

## (2). హేబెలు జీవితము నుండి గ్రహించిన విషయములు - హెబ్రీ 11:4.

** ప్రార్థన మరియు విశ్వాస జీవితాలకు మార్గదర్శకంగా ఇతని జీవితం ఉంది. ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన మంచి మాదిరిని హేబెలు కలిగి ఉన్నాడు. మంచి ప్రవర్తనతో కూడిన భక్తి ఫలము ఎంతో గొప్పది. ప్రార్థన జీవితం మరియు విశ్వాస, సమర్పణ అనుభవాలు లేకుండా దేవునికి సంతోషకరమైన రీతిలో జీవించలేము. విశ్వాసముగల వారు ప్రార్థన చేస్తారు. దేవుని యందు కలిగిఉన్న నమ్మకము ప్రతి విషయము కొరకు ఆయనతో (ప్రార్థన)సంభాషించేలా చేస్తుంది.

** దేవునితో సహవాసము నీతి మరియు పరిశుద్ధ, విశ్వాస అనుభవాలలోనికి నడిపిస్తుంది. విశ్వాసంతో కూడిన ప్రార్థన దేవుని సన్నిధిని మరియు ఆయన సహవాసమును పొందేలా చేస్తుంది. దేవునితో సన్నిహిత బంధము ఆశీర్వాద కరం. భూమ్మీద జీవించి భక్తులు ఇలాంటి సన్నిహిత దైవ సాన్నిధ్యమును కలిగి ఉన్నప్పుడు వారి జీవితాలు ధన్యమౌతాయి. కేవలం దేవుని వద్ద నుండి భౌతిక దీవెనల కొరకు ఆశించక, నిత్యజీవ రాజ్యము కొరకు కాంక్షతో, నీతియుక్తమైన ప్రార్థనా జీవితముతో దేవుని సేవించాలి.

** మనలో నిష్కపటమైన మరియు నిజమైన విశ్వాసం లేకపోతే మన ప్రార్థనలకు జవాబు రాదు. మనం ప్రార్థన చేసినప్పుడు మనం అడిగిన వాటిని పొంది ఉన్నామని విశ్వసించాలి. ఎడతెగని ప్రార్థన జీవితమును విశ్వాసి జీవితంలో నుండి వేరు చేయకూడదు. అన్ని సమయాలలో ప్రార్థన చేయాలి. అత్యధిక సమయం ప్రార్థన చేయాలి. అనేకుల కొరకు విజ్ఞాపన చేయాలి. లేఖనాలలోని దేవుని చిత్తమును నెరవేరుట కొరకు ప్రార్థన చేయాలి. ప్రతి విషయములోను ముందుగా దేవునికి ప్రార్థన చేయడానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. దీనమనస్సు కలిగి ప్రార్థన చేయాలి.

** దేవుని యందు పరిపూర్ణమైన నిరీక్షణ కలిగి మనము ప్రార్థన చేయాలి. అలా చేసినప్పుడు దేవుడు గొప్ప కార్యాలు చేస్తాడు. మనము మన పాపములను ఒప్పుకొని ప్రార్థన చేసినప్పుడు దేవుడు మన ప్రార్థన వింటాడు. మనము చెడ్డ ఉద్దేశాలతో అడిగినప్పుడు దేవుడు మన ప్రార్థనలను ఎంతమాత్రమూ అంగీకరించడు. యాకోబు 4:2-3. పట్టుదలతో ప్రార్థన చేయాలని యేసుక్రీస్తు బోధించాడు. మత్తయి 7:7. ప్రార్థనచేయునప్పుడు పట్టుదల కలిగి ప్రార్థన చేయాలి అని అపోస్తలుడైన పౌలు కూడా బోధించాడు. పాతనిబంధనలోని భక్తులు మరియు పరిశుద్ధులు కూడా ఈ విధముగానే ప్రార్థన చేశారు. ఈ విధముగా ప్రార్థన చేయడం ద్వారా దేవుని అద్భుత కార్యాలను వారు అనుభవించారు. మన ప్రార్థనలు దీవెన కరంగా ఉండాలి అంటే మనము దేవుని స్తుతిస్తూ ఆయనను పూజించాలి.

** మానవజాతి కొరకు తన రక్షణ ప్రణాళికలోని విమోచన కార్యంలో విశ్వాసులను సహ పని వారిగా దేవుడు నియమించాడు. కొన్ని విషయాలలో పరిశుద్ధతకు, నమ్మకానికి, పట్టుదల గల తన ప్రజల ప్రార్థనలకు దేవుడు తనను తాను పరిమితం చేసుకున్నాడు. విశ్వాసుల ప్రార్థనలు లేకపోతే దేవుని రాజ్యంలో నెరవేరని అనేక సంగతులు ఉన్నాయి. నిర్గమ 33:11. సువార్త అనే పంట కోతకు పని వారిని పంపాలని దేవుడు కోరుతున్నాడు. విశ్వాసంతో ప్రార్థన చేసిన వారు గొప్ప కార్యాలు అనుభవిస్తారు. ప్రార్థన ద్వారా బైబిల్లో ఎంతో మంది భక్తులు గొప్ప కార్యాలను పొందుకున్నారు. ఎడతెగక ప్రార్థన చేయుమని పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడింది. ఎవరి జీవితాలలో దేవుని సహాయం తప్పనిసరి అవుతుందో వారి కొరకు మనము ప్రార్థన చేయాలి. విశ్వాసముతో ప్రార్థన చేయాలి. పట్టుదలతో ప్రార్థన చేయాలి. భూమి మీద తన పరిచర్యలో యేసుక్రీస్తు ఈ విధముగా ప్రార్థన చేశాడు. విజ్ఞాపన ప్రార్థన చేయడంలో పరిశుద్ధాత్మ దేవుని పాత్ర ఉంది.

# 4. ప్రార్థనా వీరుల జీవితముల నుండి ఇతరులకు బోధించే విషయములు.

## (1). దానియేలు జీవితము నుండి ఇతరులకు బోధించే విషయములు.

దానియేలు మొదటి నుండి తనను తాను అపవిత్ర పరచుకోకూడదు నిర్ణయించుకున్నాడు. మరణం సంభవించినా సరే అతడు తన నమ్మకాల విషయంలో రాజీ పడడు. దానియేలు తన వలే దేవుని ప్రేమించి, దేవుని కొరకు రోషం కలిగిన వారితోనే సహవాసం కలిగి ఉన్నాడు. ప్రార్థన జీవితంగల దానియేలు రాజు మరచిపోయిన కలకు సహితము తాను చూసి అర్థం చెప్పగల విశేషమైన మరియు అరుదైన వరము కలిగి ఉన్నాడు. దేవుని కృపను పొంది ఉన్నాడు. బబులోను లోని అందరికంటే విశేషమైన దైవిక జ్ఞానం కలిగి ఉన్నాడు. ప్రార్థన చేసినప్పుడు ఎరుషలేము వైపు తిరిగి ప్రార్థన చేశాడు. దేవుని ఆలయం పట్ల ప్రేమ కలిగి ఉన్నాడు. తన ఉద్యోగంలో ఎంతో నమ్మకస్తుడు మరియు లోపంలేని వాడు. ప్రపంచ భవిష్యత్తును గూర్చి గొప్ప దర్శనాలు దానియేలు చూశాడు. దానియేలు ప్రార్థనా జీవితమును గలవాడు.

మరణ శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలుసుకున్నాడు. కానీ భయపడలేదు. యధాప్రకారముగా అనుదినము దేవునికి ప్రార్థన చేశాడు. తన గదిలోనికి వెళ్లి ఎరుషలేము తట్టు తిరిగి ప్రార్థన చేశాడు. దేవునికి ప్రార్థన చేస్తూ మరియు ఆయనను స్తుతించాడు. బబులోనులోని నైతిక వాతావరణము అన్యజనుల విగ్రహారాధనతో నిండి ఉన్నది. దానియేలుకు బోధింపబడినదంతయు దేవుని చట్టానికి మరియు ఆయన నీతి నియమాలకు విరుద్ధంగా ఉన్నది. దేవునితో సన్నిహిత బంధము ఆశీర్వాద కరం. భూమ్మీద జీవించి భక్తులు ఇలాంటి సన్నిహిత దైవ సాన్నిధ్యమును కలిగి ఉన్నప్పుడు వారి జీవితాలు ధన్యమౌతాయి. రాబోయే తరాలకు మార్గదర్శకము అవుతాయి.

## (2). హనోకు జీవితము నుండి ఇతరులకు బోధించే విషయములు.

ప్రతి దినము ఇతడు దేవుని సేవించాడు. భక్తిపూర్వకంగా దేవుణ్ణి సేవించడం ఆయనకు ఆనందాన్ని కలుగ చేసే సంగతి. భక్తిపుర్వకమైన విశ్వాస జీవితాన్ని దేవుడు ఇష్టపడతాడు. ప్రార్ధనా జీవితంలో మరియు విశ్వాసము అనుభవంలో వెనుదిరిగి చూడకుండా ముందుకు సాగే వారికి దేవుడు గొప్ప కార్యాలు జరిగిస్తాడు. తమ జీవిత విధానం ద్వారా దేవుని మహిమ పరచాలని కోరుకునేవారు ఈ విధముగానే జీవించాలి. దేవునితో సహవాసం చేయడమంటే, ప్రార్ధనా జీవితమును, విశ్వాసమును, పరిశుద్ధ నడవడికను కలిగి జీవించడమే. ఈ అనుభవాలు లేకుండా దేవునితో సహవాసం చేయడం సాధ్యం కాదు. మరణము చూడకుండా దేవునితో ఆయన రాజ్యమును చేరుకోవడం అంటే ప్రార్ధనా జీవితమును మరియు విశ్వాసముతో కూడిన పరిశుద్ధ ప్రవర్తన లేకుండా సాధ్యం కాదు. భక్తిపూర్వకంగా దేవుణ్ణి సేవించడం ఆయనకు ఆనందాన్ని కలుగ చేసే సంగతి. భక్తిపుర్వకమైన విశ్వాస జీవితాన్ని దేవుడు ఇష్టపడతాడు. ప్రార్ధనా జీవితంలో మరియు విశ్వాసము అనుభవంలో వెనుదిరిగి చూడకుండా ముందుకు సాగే వారికి దేవుడు గొప్ప కార్యాలు జరిగిస్తాడు. దేవుడు అంగీకారము తెలిపేందుకు యోగ్యమైన మరియు దేవుని వలన అభినందనలు పొందగలిగిన భక్తి జీవితము అనుదినము ఆయనతో సహవాసము చేయుట ద్వారా సాధ్యమవుతుంది. దేవునితో సహవాసము నీతియుక్తమైన మరియు పరిశుద్ధ, విశ్వాస అనుభవాలలోనికి నడిపిస్తుంది. విశ్వాసంతో కూడిన ప్రార్ధన దేవుని సన్నిధిని మరియు ఆయన సహవాసమును పొందేలా చేస్తుంది. దేవుని సహవాసం మానవ జీవితములకు సార్ధకత నిస్తుంది.

## (3). అబ్రాహాము జీవితము నుండి ఇతరులకు బోధించే విషయాలు.

తన కుటుంబము దేవుని మార్గాలలో నడుచుకొనునట్లు వారికి ఖండితముగా ఆజ్ఞాపించాడు. శత్రువుల బారి నుండి తన వారిని తప్పించడానికి యుద్ధాలు చేశాడు. రాబోయే కాలంలో తన రక్షణ సంకల్పాన్ని దేవుడు నెరవేర్చడానికి అబ్రాహామును పిలిచాడు. మెస్సయ్య రావడానికి కొన్ని వందల సంవత్సరాల పూర్వమే దేవుడు ఈ విధంగా తన సంకల్పాన్ని అమలు చేశాడు. ప్రార్థన జీవితం కలిగిన అబ్రహాము దేవుని ఆజ్ఞలకు విధేయత చూపాడు. తన కుమారుని కంటే ఎక్కువగా దేవుని ప్రేమించాడు. కలము లేని శాంతియుతమైన మార్గాన్ని ఎంచుకున్నాడు. తన పని వారికి మరియు లోతు పని వారికి కలహము వచ్చినప్పుడు వారిని శాంతింపజేశాడు. పునాదులు గల పట్టణం కొరకు అబ్రహాము నిరీక్షించాడు. అబ్రాహాము దేవుని పిలుపు పొందుకుని తాను వెళ్ళిన ప్రతిచోటా బలిపీఠమును కట్టి ప్రార్థన చేశాడు. దేవునితో స్నేహపూర్వకమైన బంధాన్ని కలిగిన అబ్రాహాము దేవునికే ఆతిథ్యమిచ్చే ఆధిక్యతను పొందుకున్నాడు. లోతు కుటుంబమును ఉగ్రత నుండి రక్షించడానికి విజ్ఞాపన ప్రార్థన చేశాడు. అబ్రహాము ప్రార్థన పరుడు అందువలన సమర్పణ గలిగినవానిగా మార్పు నొందాడు. దేవుని పిలుపు మేరకు తనకున్న సమస్థాన్ని విడిచి మరియు తన వారిని విడిచి ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఎడతెగని ప్రార్థన జీవితమును విశ్వాసి జీవితంలో నుండి వేరు చేయకూడదు. అన్ని సమయాలలో ప్రార్థన చేయాలి. అత్యధిక సమయం ప్రార్థన చేయాలి. అనేకుల కొరకు విజ్ఞాపన చేయాలి. లేఖనాల లోని దేవుని చిత్తమును నెరవేరుట కొరకు ప్రార్థన చేయాలి. అబ్రాహాము వలే ప్రార్థన బలిపీఠాలు కట్టాలి. దేవుని చిత్తాన్ని కనుగొనాలి.

## 5. ప్రార్థనా వీరుల జీవితములలోని మంచి విషయములు.

ప్రార్థనావీరులు బైబిల్ గ్రంధంలో అనేక మంది ఉన్నారు. ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది. ప్రార్థన దేవుని క్షమాపణను కలుగజేస్తుంది. ప్రార్థన వలన దేవుని నుండి గొప్ప కార్యాలను పొందగలము. మనుషులకు అసాధ్యమైన వాటిని ప్రార్థన ద్వారా దేవుడు సాధ్యం చేస్తాడు. విశ్వాసంతో ప్రార్థన చేసినప్పుడు దేవుడు వింటాడు. విశ్వాసంతో ప్రార్థన చేసిన వారు గొప్ప కార్యాలు అనుభవిస్తారు. నీతిమంతుల ప్రార్థన బహు బలము గలదై ఉంటుంది అని యాకోబు తన పత్రికలో రాశాడు. యేసుక్రీస్తులో విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడి ప్రార్థన చేసే వ్యక్తులకు దేవుడు జవాబు ఇస్తాడు. మన జీవితాలలో పాపమును విడిచి పెట్టకపోతే మన ప్రార్థనలను ప్రభువు వినడు అని కీర్తనకారుడు చెబుతున్నాడు. కీర్తన 66:18. ప్రార్థనలు ప్రయోజనకరంగా ఉండాలి అంటే పట్టుదల కలిగి ప్రార్థన చేయడం కూడా అవసరమే. విశ్వాసము కలిగి దేవుని యందు పరిపూర్ణమైన నిరీక్షణ కలిగి మనము ప్రార్థన చేయాలి. ప్రార్థన వలన దేవుని నుండి గొప్ప కార్యాలను పొందగలము. మనుషులకు అసాధ్యమైన వాటిని ప్రార్థన ద్వారా దేవుడు సాధ్యం చేస్తాడు. విశ్వాసంతో ప్రార్థన చేసినప్పుడు దేవుడు వింటాడు. మన ప్రార్థన జీవితమును ప్రోత్సహించే మంచి విషయాలు భక్తుల జీవితంలో ఉన్నాయి.

### (1). దానియేలు జీవితంలో మంచి విషయాలు - దానియేలు 6:12.

A. ప్రపంచ భవిష్యత్తును గూర్చి గొప్ప దర్శనాలు దానియేలు చూశాడు. దేవుని శాసనాలను అనుసరించే విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా జీవించాడు.

B. ధర్మశాస్త్రమును మరియు ప్రవక్తల గ్రంథాలను అధ్యయనం చేశాడు. నెరవేర్పుకై ప్రార్థన చేసాడు.

C.దానియేలు ప్రార్థనా జీవితమును గలవాడు. మరణ శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలుసుకున్నాడు. కానీ భయపడలేదు. యధా ప్రకారముగా అనుదినము దేవునికి ప్రార్థన చేశాడు.

D. తన గదిలోనికి వెళ్లి ఎరుషలేము తట్టు తిరిగి ప్రార్థన చేశాడు. దేవునికి ప్రార్థన చేస్తూ మరియు ఆయనను స్తుతించాడు. బబులోనులోని నైతిక వాతావరణము అన్యజనుల విగ్రహారాధనతో నిండి ఉన్నది. దానియేలుకు బోధింపబడినదంతయు దేవుని చట్టానికి మరియు ఆయన నీతి నియమాలకు విరుద్ధంగా ఉన్నది. దానియేలు మొదటి నుండి తనను తాను అపవిత్ర పరచుకోకూడదు నిర్ణయించుకున్నాడు.

E. మరణం సంభవించినా సరే అతడు తన నమ్మకాల విషయంలో రాజీ పడడు. దానియేలు తన వలే దేవుని ప్రేమించి, దేవుని కొరకు రోషం కలిగిన వారితోనే సహవాసం కలిగి ఉన్నాడు.

F. ప్రార్థన జీవితంగల దానియేలు రాజు మరచిపోయిన కలకు సహితము తాను చూసి అర్థం చెప్పగల విశేషమైన మరియు అరుదైన వరము కలిగి ఉన్నాడు. దేవుని కృపను పొంది ఉన్నాడు.

G. బబులోను లోని అందరికంటే విశేషమైన దైవిక జ్ఞానం కలిగి ఉన్నాడు. ప్రార్థన చేసినప్పుడు ఎరుషలేము వైపు తిరిగి ప్రార్థన చేశాడు. దేవుని ఆలయం పట్ల ప్రేమ కలిగి ఉన్నాడు.

H. దేవుని వలన ప్రేమించబడ్డాడు. దేవునికి బహు ప్రియుడు.

దేవునితో సహవాసము నీతి మరియు పరిశుద్ధ, విశ్వాస అనుభవాలలోనికి  నడిపిస్తుంది. విశ్వాసంతో కూడిన ప్రార్థన దేవుని సన్నిధిని మరియు ఆయన సహవాసమును పొందేలా చేస్తుంది. దేవునితో సన్నిహిత బంధము ఆశీర్వాదకరముగా ఉంటుంది.

## (2). హేబెలు జీవితములో మంచి విషయాలు - హెబ్రీ 11:4

A. హేబెలు మరణించాడు కానీ ఇతని భక్తి జీవితం ఇంకా మాట్లాడుతూనే ఉంది. ప్రార్థన మరియు విశ్వాస జీవితాలకు మార్గదర్శకంగా ఇతని జీవితం ఉంది. ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన మంచి మాదిరిని హేబెలు కలిగి ఉన్నాడు.

B. హేబెలు తన సహోదరుని కంటే శ్రేష్టమైన బలి దేవునికి అర్పించాడు. దేవుని వద్ద సాక్ష్యం పొందాడు. రాబోతున్న తరాలవారికి ఇతని జీవితం సజీవ సాక్ష్యం.

## (3). అబ్రాహాము జీవితములోని మంచి విషయాలు - ఆదికాండము 12:1-3

A. అబ్రాహాము దేవుని పిలుపును పొందాడు.

B. దేవుని పిలుపుకు వెంటనే విధేయత చూపాడు.

C. నమ్మకమైన మనసు కలిగి అబ్రాహాము దేవుని సేవించాడు.

D. తన కుమారుని కంటే దేవునినే అబ్రాహాము ఎక్కువగా ప్రేమించాడు.

E. సమస్త జనములకు ఆశీర్వాదకరమైన జీవితమును కలిగి ఉన్నాడు. తన కుటుంబము దేవుని మార్గాలలో నడుచుకొనునట్లు వారికి ఖండితముగా ఆజ్ఞాపించాడు. శత్రువుల బారి నుండి తన వారిని తప్పించడానికి యుద్ధాలు చేశాడు. రాబోయే కాలంలో తన రక్షణ సంకల్పాన్ని దేవుడు నెరవేర్చడానికి అబ్రాహామును పిలిచాడు. మెస్సయ్య రావడానికి కొన్ని వందల సంవత్సరాల పూర్వమే దేవుడు ఈ విధంగా తన సంకల్పాన్ని అమలు చేశాడు.

యేసుక్రీస్తులో విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడి ప్రార్థన చేసే వ్యక్తులకు దేవుడు జవాబు ఇస్తాడు. మన జీవితాలలో పాపమును విడిచి పెట్టకపోతే మన ప్రార్ధనలను ప్రభువు వినడు అని కీర్తనకారుడు చెబుతున్నాడు. కీర్తన 66:18. ప్రార్థనలు ప్రయోజనకరంగా ఉండాలి అంటే పట్టుదల కలిగి ప్రార్థన చేయడం కూడా అవసరమే. విశ్వాసము కలిగి దేవుని యందు పరిపూర్ణమైన నిరీక్షణ కలిగి మనము ప్రార్థన చేయాలి. అలా చేసినప్పుడు దేవుడు గొప్ప కార్యాలు చేస్తాడు. మనము మన పాపములను ఒప్పుకొని ప్రార్థన చేసినప్పుడు దేవుడు మన ప్రార్థన వింటాడు. మనము చెడ్డ ఉద్దేశాలతో అడిగినప్పుడు దేవుడు మన ప్రార్థనలను ఎంతమాత్రమూ  అంగీకరించడు. యాకోబు 4:2-3. పట్టుదలతో ప్రార్థన చేయాలని యేసుక్రీస్తు బోధించాడు. మత్తయి 7:7. ప్రార్థనచేయునప్పుడు పట్టుదల కలిగి ప్రార్థన చేయాలి అని అపోస్తలుడైన పౌలు కూడా బోధించాడు. పాతనిబంధనలోని భక్తులు మరియు పరిశుద్ధులు కూడా ఈ విధముగానే ప్రార్థన చేశారు. ఈ విధముగా ప్రార్థన చేయడం ద్వారా దేవుని అద్భుత కార్యాలను వారు అనుభవించారు. యేసు క్రీస్తు నామమున ప్రార్థన చేయాలి. మీరు నా నామమున దేనిని అడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పొందుటకు దానిని చేయును. యోహాను14:13-14. మన ప్రార్థనలను దేవుని వ్యక్తిత్వానికి, ఆయన స్వభావానికి అనుగుణంగా ఉండేలా చేయాలి. దేవుని పరిపూర్ణ ఉద్దేశ్యాన్ని అనుసరించి ప్రార్థన చేసినప్పుడు ఆ ప్రార్థన ప్రయోజనకరంగా ఉంటుంది. ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యము ఏదనగా ఆయన చిత్తానుసారముగా మనము ఏది అడిగినా ఆయన మన మనవి ఆలకించెను. 1యోహాను 5:14. పరలోకమందు నీ చిత్తము నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక అని యేసుక్రీస్తు నేర్పిన ప్రార్థన ఈ సత్యాన్ని బోధిస్తుంది.

మనము ప్రార్థన చేయకపోతే వ్యక్తిగతంగా మనకు మరియు ఆయన శరీరమైన సంఘానికి దేవుని విమోచన ఉద్దేశ్యం నెరవేరకుండా నిజముగా ఆటంకపరిచే వారమవుతాము. మన ప్రార్థనలు ప్రయోజనకరంగా ఉండాలంటే అనేక షరతులు నెరవేర్చాలి. మనలో నిష్కపటమైన మరియు నిజమైన విశ్వాసం లేకపోతే మన ప్రార్థనలకు జవాబు రాదు. మనం ప్రార్థన చేసినప్పుడు మనం అడిగిన వాటిని పొంది ఉన్నామని విశ్వసించాలి. ఎడతెగని ప్రార్థన జీవితమును విశ్వాసి జీవితంలో నుండి వేరు చేయకూడదు. అన్ని సమయాలలో ప్రార్థన చేయాలి. అత్యధిక సమయం ప్రార్థన చేయాలి. అనేకుల కొరకు విజ్ఞాపన చేయాలి. లేఖనాల లోని దేవుని చిత్తమును నెరవేరుట కొరకు ప్రార్థన చేయాలి. మనము దేవుని ప్రేమించాలి. మరియు ఆయనను సంతోష పరచాలి. ఇవి తప్పనిసరి. నీతిమంతుల ప్రార్థన బహు బలము గలదై ఉంటుంది అని యాకోబు తన పత్రికలో రాశాడు. యేసుక్రీస్తులో విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడి ప్రార్థన చేసే వ్యక్తులకు దేవుడు జవాబు ఇస్తాడు. మన జీవితాలలో పాపమును విడిచి పెట్టకపోతే మన ప్రార్థనలను ప్రభువు వినడు అని కీర్తనకారుడు చెబుతున్నాడు. కీర్తన 66:18. ప్రార్థనలు ప్రయోజనకరంగా ఉండాలి అంటే పట్టుదల కలిగి ప్రార్థన చేయడం కూడా అవసరమే. విశ్వాసము కలిగి దేవుని యందు పరిపూర్ణమైన నిరీక్షణ కలిగి మనము ప్రార్థన చేయాలి. అలా చేసినప్పుడు దేవుడు గొప్ప కార్యాలు చేస్తాడు. మనము మన పాపములను ఒప్పుకొని ప్రార్థన చేసినప్పుడు దేవుడు మన ప్రార్థన వింటాడు. మనము చెడ్డ ఉద్దేశాలతో అడిగినప్పుడు దేవుడు మన ప్రార్థనలను ఎంతమాత్రమూ  అంగీకరించడు. యాకోబు 4:2-3. పట్టుదలతో ప్రార్థన చేయాలని యేసుక్రీస్తు బోధించాడు. మత్తయి 7:7. ప్రార్థనచేయునప్పుడు పట్టుదల కలిగి ప్రార్థన చేయాలి అని అపోస్తలుడైన పౌలు కూడా బోధించాడు. పాతనిబంధనలోని భక్తులు మరియు పరిశుద్ధులు కూడా ఈ విధముగానే ప్రార్థన చేశారు.

## 6. ప్రార్ధనా వీరులను ప్రభావితం చేసిన విషయాలు.

**హేబెలును ప్రభావితం చేసిన "సమర్పణ స్వభావం". హెబ్రీ 11:4.**

ఆదాము, హవ్వల రెండవ కుమారుడు. హేబెలు అనగా ఆవిరి అని అర్థము. ఇతని జీవిత కాలము అటువంటిదే. దేవుడు ఆది జనులకు అర్పణలు యాగములు అర్పించు విధానాన్ని తెలియజేసి ఉన్నాడు. ఇతడు గొర్రెల కాపరి. తన మందలో క్రొవ్విన గొర్రె పిల్లను తెచ్చి యాగము చేశాడు. రాబోయే రక్షకుని గుర్తించి తన యాగమును విశ్వాసముతో అర్పించాడు. దేవుడు అతని అర్పణ అంగీకరించాడు. సమర్పణ స్వభావము కలిగినవారు దేవునికి ఇష్టమైన జీవితం జీవిస్తారు. స్వార్థము వలన సమర్పణ అనే స్వభావము మానవుని హృదయములో నుండి తొలగిపోతుంది. స్వార్థము సమర్పణ అనే స్వభావానికి అవరోధం అవుతుంది. స్వార్థము కలిగిన వారు తమ ప్రార్థనలను సొంత ప్రయోజనం కొరకు చేస్తారు. ఈ చివరి దినములలో సమర్పణ అనే స్వభావము లేని ప్రజలు విస్తారముగా ఉన్నారు. స్వార్థముతో జీవిస్తున్న ప్రజలు విస్తారముగా ఉన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు తమ సొంత ప్రయోజనాల కొరకు మాత్రమే ప్రార్థనలు చేస్తున్నారు. ఇతరుల ఎడల ఏమాత్రం దయ లేకుండా స్వార్థముతో చేసే ప్రార్థన దేవుడు వినడు. మన ప్రార్థనలో భూసంబంధమైన మనస్సు కలిగియుండుటకు గల కారణము స్వార్థం. విశ్వాసులు ఈ లోక విషయాల మీద మనసు నిలపకూడదు. స్వార్థము గలవారు భూసంబంధమైన విషయాల మీద మనస్సును నిలుపుతారు. మన కొరకు మనము పేరు సంపాదించుకొనుటకు చూడకూడదు. క్రీస్తు మనకొరకు జీవించెను. క్రీస్తు మనకొరకు మరణించి, తిరిగి లేచెను. క్రీస్తు వలె సమర్పణ స్వభావము కలిగి మనము జీవించినప్పుడు, సమర్పణ అనే సత్యము మనమీద ప్రభావము చూపినప్పుడు హేబెలు వంటి జీవితమును జీవించగలము

